# Phone call between Prime Minister Shri NarendraModi and H.E. Mr. Benjamin Netanyahu, Prime Minister of Israel

October 05, 2020

## ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గౌరవనీయ బెంజమిన్ నెతన్యాహు మధ్య ఫోన్ కాల్

అక్టోబర్ 05, 2020

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గౌరవనీయ బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో మాట్లాడారు

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మరియు ఇజ్రాయెల్ ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యూదుల నూతన సంవత్సరం మరియు యూదుల పండుగ సుక్కోట్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో ముఖ్యంగా పరిశోధన, వైద్య పరీక్ష సాధనాల క్షేత్ర స్థాయి ప్రయోగాలు మరియు టీకాల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి ద్వైపాక్షిక సహకార పురోగతిని నేతలు సానుకూలంగా సమీక్షించారు. ఇరు దేశాల ప్రజల శ్రేయస్సుకే కాకుండా యావత్ మానవాళి శ్రేయస్సు కోసం ఈ కీలకమైన అంశాల్లో పరస్పర సహకారం ఎంతో ముఖ్యమని వారు అంగీకరించారు.

నీరు, వ్యవసాయం, ఆరోగ్యం, వాణిజ్యం, స్టార్టప్ మరియు నవకల్పనలు వంటి అంశాల్లో ప్రస్తుతం పరస్పర సహకారం కొనసాగుతున్న తీరును కూడా వారు సమీక్షించారు. ఈ సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడంపై చర్చించారు.

ప్రాంతీయంగా మరియు అంతర్జాతీయంగా ఎప్పటికప్పుడు పుట్టుకొస్తున్న సవాళ్లు మరియు అవకాశాలపై తమ తమ అభిప్రాయాలను పంచుకునేందుకు, మరియు భారీ స్థాయిలోని ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మార్గనిర్దేశం చేసేందుకు తరచుగా సమావేశాలు నిర్వహించడం కొనసాగించాలని నేతలు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 05, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.